రోగమొస్తే కష్టమే..

- సింగరేణి ఏరియా ఆస్పత్రిలో వైద్యుల కొరత
- పనిచేస్తున్నది ఎనిమిది మంది మాత్రమే..
- ఉన్నవారిపైనే అధిక పని ఒత్తిడి
- కార్మికులకు సరిగా అందని వైద్యం

8





- రైతన్నలకు ఈ ఏడాదంతా అవరోధాలే
- సన్నవడ్లకు రూ.500 బోనస్‌తో కొంత ఊరట
- రుణమాఫీతో అన్నదాతలకు కాస్త ఉపశమనం
- 'సాయం' అందక పెట్టుబడి కష్టాలు ఎదుర్కొంటున్న వైనం
- ఓరుగల్లుకు పత్తి పరిశోధన కేంద్రం మంజూరు
- వరంగల్ వారసత్వ పంట చపాట మిర్చికి జీఐ ట్యాగ్
- సాగునీటి ప్రాజెక్టు పనుల్లో కదలిక

సాగు తడబాటు!

2024 కాలచక్రం

ఆశించిన స్థాయిలో పత్తి, మిర్చి పంటలకు దక్కని మద్దతు ధర

ఆరుగాలం శ్రమించిన రైతన్నకు ఈ ఏడాది కూడా సాగు కష్టాలు తప్పలేదు. ప్రకృతి విపత్తులకు ఎదురొడ్డి మరీ పంటలు పండించినా.. చివరకు మద్దతు ధర కరువై కుదేలయ్యాడు. అసలే పరిస్థితులు అనుకూలించక.. దిగుబడులు ఆశించిన మేరరాక దిగాలు పడుతున్న వేళ.. పంటలకు సరైన ధరలు దక్కకపోవడంతో తీవ్ర నష్టాలను మూటగట్టుకున్నాడు. ముఖ్యంగా పత్తి, మిర్చి రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500బోనస్ ఇవ్వడం కొంత ఉపశమనాన్నిచ్చింది. ఇక కాంగ్రెస్ ఎన్నికల హామీగా ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీ అమలుతో ఊరట లభించినా.. పెట్టుబడి సాయంగా రైతు భరోసా ఇవ్వకపోవడం, రూ.2లక్షలకుపైగా రుణం ఉన్నవారికి మాఫీ చేయకపోవడం పట్ల అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఇదిలాఉంటే సాగురంగానికి ప్రాధాన్యం కల్పిస్తూ వరంగల్ మిర్చికి జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జీఐ) ట్యాగ్ లభించడం.. అఖిల భారత పత్తి పరిశోధన పథకం(ఏఐసీఆర్) కింద వరంగల్‌లో పత్తి పరిశోధన కేంద్రం మంజూరు కావటం.. సాగునీటి ప్రాజెక్టుల పనుల్లో కొంత కదలిక రావడంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

7



భయపెట్టిన విపత్తులు

ఈ ఏడాది ప్రకృతి వైపరీత్యాలతో తల్లడిల్లిన ఓరుగల్లు

- కుంభవృష్టి వానలు.. జల ప్రళయాలతో జనం విలవిల
- పచ్చని అడవిలో విధ్వంసం సృష్టించిన పెనుగాలులు
- మేడారం కేంద్రంగా భూ ప్రకంపనలతో ప్రజలు గజగజ

7



వనదేవతల గద్దెలను దర్శించుకుంటున్న భక్తులు

మేడారంలో భక్తజన సందడి

మేడారం, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో వనదేవతల భక్తజన సందడి ఆదివారం నెలకొంది. సుదూర ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు తల్లుల గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. 20 వేల మందికి పైగా భక్తులు మేడారం చేరుకోవడంతో దేవతల ప్రాంగణం కోలాహలంగా మారింది. మినీజాతర సమీపిస్తుండడంతో వారంతం సెలువు కావడంతో భక్తుల రద్దీ పెరిగిందని అధికారులు అంటున్నారు. మేడారం పరిసరాల్లో, గద్దెల వద్ద పోలీసుల భద్రత చర్యలు చేపట్టారు.

క్రైం కార్నర్



సంఘటన స్థలంలో రైతు రామకృష్ణ మృతదేహం

విద్యుదాఘాతంతో రైతు మృతి

మంగపేట, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన ములుగు జిల్లా మంగపేట మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. తోటి రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కోమటిపల్లి ఎస్టీకాలనీకి చెందిన రైతు జవ్వాజి రామకృష్ణ (35) ఆదివారం ఉదయం నాటు వేసేందుకు బూర్కబంధం (కట్టుకాలువ) ప్రాంతంలో తన పొలం వద్దకు వెళ్లాడు. మోటార్ ఆన్ చేయగా విద్యుత్ సరఫరా కాకపోవడంతో శివారులోని ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లాడు. ఎల్టీ వైర్లకు మోటార్ తీగలు తగలించే క్రమంలో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య పుష్పలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడికి ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

వెంకటాపురం, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ముకునూరుపాలెం గ్రామంలో శనివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామంలోని మడవి కోసయ్య అలియాస్ నగేష్ (31) కొన్నిరోజులుగా మద్యానికి బానిసయ్యాడు. శనివారం రాత్రి మద్యం సేవించేందుకు కుటుంబ సభ్యులను డబ్బులు అడగ్గా ఇవ్వకపోవడంతో మనస్తాపం చెందాడు. ఇంట్లో ఉన్న పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే కోసయ్య మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపారు.

చికిత్స పొందుతూ బాలిక మృతి

వెంకటాపురం, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : చికిత్స పొందుతూ బాలిక మృతిచెందిన సంఘటన మండలంలోని బెస్తగూడెం గ్రామంలో ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... బెస్తగూడెం గ్రామంలోని కంపెల్లి సంజన (13) ఈనెల 7న ఇంట్లో ఎవరూలేని సమయంలో పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతిచెందింది. బాలిక కొంతకాలంగా మతిస్థిమితం లేకుండా ఉంటోందని, ఇదేక్రమంలో పురుగులమందు తాగిందని కుటుంబసభ్యులు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన వెల్లడించారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

చిట్యాల, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): క్రీడల్లో గెలుపోటమలుడి సహజమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో చిట్యాల మండల కేంద్రంలో చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి, రేగొండ మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం ఆదివారం జరిగింది. బహుమతుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. టోర్నీలో టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి జట్టు విజేతగా నిలవగా, చిట్యాల టీం రన్నరప్‌గా నిలిచింది. గెలుపొందిన జట్లకు నగదుబహుమతులతో పాటు షీల్డులు అందించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఏఎంసీ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి, టీపీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, డీసీసీ కార్యదర్శి మధువంశీకృష్ణ, మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్, మాజీ జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, నాయకులు రాజ్‌మహ్మద్, అల్లకొండ కుమార్, సర్వ శరత్, శ్రీనివాసరావు, అల్లం రాజు, లవన్‌బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులందిస్తున్న ఎమ్మెల్యే



తలంబ్రాలు పోస్తున్న అర్చకులు

కమనీయం.. మల్లన్న కల్యాణం

- తిలకించి పులకించిన భక్తజనం
- వెల్లివిరిసిన ఆధ్యాత్మిక వాతావరణం
- భక్తిపారవశ్యంలో ఓలలాడిన కొమురవెల్లి

7

యథేచ్ఛగా గర్భవిచ్ఛిత్తి మాత్రల విక్రయం

తనిఖీలు మరిచిన అధికారులు

భూపాలపల్లి కలెక్టరేట్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని పలు మెడికల్ షాపుల నిర్వాహకులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందులు విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే భూపాలపల్లిలో యథేచ్ఛగా గర్భ విచ్ఛన్నతి మాత్రలు జోరుగా సాగుతోందని తెలుస్తోంది. గతనెలలో భూపాలపల్లి మండలానికి చెందిన ఓ మహిళకు స్థానిక ఆర్ఎంపీ సూచనతో భూపాలపల్లి పట్టణానికి చెందిన ఒక మెడికల్ షాపు నిర్వాహకుడు గర్భవిచ్ఛిన్నతి మాత్రలు విక్రయించాడు. ఆ మహిళ తీవ్ర అస్వస్థతకు గురికావడంతోగర్భవిచ్ఛిన్నతి మాత్రల విక్రయాలు జోరుగా సాగుతున్నాయనే విషయం బహిర్గతమైంది. దీనికి తోడు చాలా మెడికల్ షాపుల్లో ఫార్మసిస్టులు కాకుండా అర్హతలేని వ్యక్తులు మందులు అమ్ముతున్నారనే విమర్శలు ఉన్నాయి. తనిఖీలు చేసి నిబంధనల ఉల్లంఘన జరగకుండా చూడాల్సిన డ్రగ్ కంట్రోల్ అధికారులు మామూళ్ల మత్తులో మునిగి తెలుతుండటంతో మెడికల్ షాపుల నిర్వాహకులది ఆడిందే ఆట, పాడిందే పాట అన్నట్టు పరిస్థితి నెలకొంది. దీనిపై కలెక్టర్ రాహుల్‌శర్మ వెంటనే స్పందించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న మెడికల్‌షాపులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.



ఫిజికల్ టెస్టులలో పాల్గొన్న శాస్త్రవేత్తలు

సరస్వతీ బ్యారేజీలో జియో ఫిజికల్ టెస్టులు

- మూడో విడత ప్రక్రియ ప్రారంభం
- భూమి స్వభావాన్ని తెలుసుకుంటున్న శాస్త్రవేత్తలు

మహదేవపూర్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని సరస్వతీ బ్యారేజీలో ఆదివారం జియో ఫిజికల్ టెస్టులు ప్రారంభమయ్యాయి. బ్యారేజీలో లీకేజీలు సంభవించిన నేపథ్యంలో భూమి స్వభావాన్ని తెలుసుకొనేందుకు మూడు నెలల క్రితం ఒకటి, రెండో విడత జియో ఫిజికల్ టెస్టులు జరగ్గాయి. భారీ వర్షాల కారణంతో మూడో విడత టెస్టులను నిర్వహించలేకపోయారు. ఈ క్రమంలో ఆదివారం దాన్ని చేపట్టారు. నలుగురు సైంటిస్టులు సర్వస్వతీ బ్యారేజీ వద్దకు చేరుకొని మూడో విడత జియో ఫిజికల్ టెస్టులు ప్రారంభించారు. మూడు రోజులపాటు ఇవి జరగనున్నట్టు శాస్త్రవేత్తలు ధనంజయ్ నాయుడు, వివేక్, ప్రశాంత్ సింగ్ సవాంగ్ తెలిపారు.


టీం సభ్యులకు ఆలయ విశిష్టతను వివరిస్తున్న సూర్యకిరణ్

రామప్పకు యునెస్కో నార్త్ రీజియన్ టీం

వెంకటాపూర్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని ప్రపంచ ప్రఖ్యాతి రామప్ప దేవాలయాన్ని యునెస్కో నార్త్ స్టాండ్ రీజియన్ టీం సభ్యులు ఆదివారం సందర్శించారు. రామలింగేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శిల్పకళా సంపదను పరీక్షించి ఆలయ చరిత్ర, విశిష్టతను గైడ్‌లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మిషన్ నాలెడ్జ్ ప్రోగ్రాం ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న డాక్టర్ కుసుమ సూర్యకిరణ్ వారికి కాకతీయుల కట్టడాలు, వాటి ఆవశ్యకత, నిర్మాణ టెక్నాలజీ గురించి వివరించారు. అస్సాం రాష్ట్రం గౌహతిలోని యునైటెడ్ నేషన్స్ రిసోర్స్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అశ్వినిశర్మ మాట్లాడుతూ సస్టైనబుల్ డెవలప్‌మెంట్‌గోల్స్‌లో భాగంగా పర్యాటక సాంస్కృతిక వారసత్వ సంపదలను భావితరాలకు అందిస్తూ వాటిని పరిరక్షిస్తూ వాటి ద్వారా విజ్ఞానాన్ని సందర్శకులకు అందించేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో యునెస్కో నార్త్ రీజియన్ ప్రతినిధులు మారం మీగోస్వామి శశిబహదూర్య, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ధర్మపురి రాజగోవింద్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, అస్సాం రాష్ట్రాలకు సంబంధించిన రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో ఒకరు ఆత్మహత్య

నర్సింహులపేట (మహబూబాబాద్ జిల్లా), డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : ఆర్థిక ఇబ్బందులు తాళలేక మనస్తాపానికి గురై ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన నర్సింహులపేట మండలంలోని కొమ్ములవంచలో ఆదివారం జరిగింది. ఎస్సై ఎం.సురేష్ తెలిపిన వివరాల ప్రకారం. కొమ్ములవంచ గ్రామానికి చెందిన డొనికెన యాకన్న (38) కొద్దికాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. దీంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన తొర్రూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్సనందిస్తున్న క్రమంలో పరిస్థితి విషమించి యాకన్న మృతి చెందాడు. మృతుడు యాకన్నకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. మృతుడి భార్య సంధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉరి వేసుకుని వృద్ధురాలి ఆత్మహత్య


అనపురం సోమలక్ష్మి (ఫైల్)

పెద్దవంగర (మహబూబాబాద్ జిల్లా), డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఉరివేసుకుని వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై క్రాంతికిరణ్ వివరాల ప్రకారం... మండల కేంద్రానికి చెందిన అనపురం సోమలక్ష్మి (58) కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉంది. 5 నెలల క్రితం భర్త అనపురం సోమయ్య మృతి చెందాడు. అప్పటి నుంచి తీవ్ర మానస్థాపనికి గురై అనారోగ్యంతో బాధపడుతూ ఉంది. కాగా, ఆదివారం తెల్లవారుజామున రేకులషెడ్డులో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు వెళ్ళిచూసేసరికి అప్పటికే మృతి చెంది విగతజీవిగా ఉంది. మృతురాలి కుమారుడు అనపురం క్రిష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రాచీన దేవాలయాలు అద్భుతం

- బమ్మెర చరిత్రను ప్రపంచానికి చాటాలి
- తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి రాజేశ్వరరావు

పాలకుర్తి, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తెలంగాణలో ప్రాచీన దేవాలయాలను అద్భుతంగా తీర్చిదిద్దారని హైకోర్టు న్యాయమూర్తి రాజేశ్వరరావు అన్నారు. ఆదివారం జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని పాలకుర్తిలోని శ్రీసోమేశ్వరలక్ష్మీ నర్సింహస్వామి ఆలయం, వల్మిడిలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాల్లో న్యాయమూర్తి రాజేశ్వరావు, పద్మావతి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. బమ్మెరలోని పోతన స్మారక సమాధిని సందర్శించి పోతన మోటబావిని సందర్శించి పూజలు చేశారు. న్యాయమూర్తి మాట్లాడుతూ భాగవతం గ్రంధకర్త బమ్మెర పోతన చరిత్రను ప్రపంచానికి చాటి చెప్పేలా ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సూచించారు. పోతన జయంతి ఉత్సవాలను బమ్మెరలో జరిగేలా ప్రతీ ఒక్కరు గుర్తెరగాలని అన్నారు. ఉత్తర భారతదేశంలోని కేదారినాథ్ లాంటి దేవాలయాలకు వెళ్లాలనుకుంటారని దానిని మరిచేలా ఈ ప్రాంతంలోని దేవాలయాలను అభివృద్ధి దిశలో తీర్చిదిద్దితే పర్యాటకులు పాలకుర్తి ప్రాంతానికి కూడా పెద్ద ఎత్తున తరలివస్తారన్నారు. బసవపురాణం గ్రంధకర్త పాల్కూరికి సోమనాథుడు కూడా ఇక్కడే జన్మించాడని కవులకు నిలయంగా ఈ ప్రాంతం ప్రసిద్ధి చెందిందన్నారు. ఆయన వెంట జనగామ జిల్లా జడ్జి రవిందర్ శర్మ, అడిషనల్ జడ్జి సందీప, తహసీల్దార్ శ్రీనివాస్, సీఐ మహేందర్‌రెడ్డి, పాలకుర్తి, దవరుప్పుల ఎస్సైలు పవన్‌కుమార్, సృజన్‌కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, సీపీఎం మండల నాయకుడు సోమ సత్యం, డీవీ ఆర్ శర్మ, సురేష్ ఉన్నారు.


జీడికల్ ఆలయ సన్నిధిలో హైకోర్టు జడ్జి రాజేశ్వర్‌రావు

జీడికల్‌లో హైకోర్టు జడ్జి పూజలు

లింగాలఘణపురం : మండలంలోని సుప్రసిద్ధ జీడికల్ వీరాచల రామచంద్రస్వామి ఆలయాన్ని ఆదివారం హైకోర్టు జడ్జి రాజేశ్వరరావు పద్మావతి దంపతులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం.. ఈవో చిందం వంశీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు భార్గవాచార్యులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అంతరాలయంలో జడ్జి రాజేశ్వర్‌రావు కుటుంబ సభ్యుల పేరిట అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పట్టువస్త్రాలతో జడ్జి దంపతులు ఆలయాధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా జడ్జి రవీందర్ శర్మ, సివిల్ జడ్జి రాధ, జనగామ రూరల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి, లింగాలఘణపురం ఎస్సై బండి శ్రవణ్‌కుమార్, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ మూర్తి, ఆలయాధికారులు కెకె భరత్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

చట్టప్రకారం ప్రోటోకాల్ పాటిస్తే మంచిది

దేవుడి విషయంలో రాజకీయం చేయవద్దనుకున్నా: జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి) : చట్టప్రకారం ప్రోటోకాల్ పాటిస్తే అందరికీ బావుంటుందని, మల్లన్న కల్యాణ విషయంలో పొరపాట్లు నెలకొన్నా దేవుడి వద్ద రాజకీయం చేయడం ఇష్టం లేక ఊరుకున్నట్లు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మల్లన్న కల్యాణానికి మంత్రులు హాజరు కాకపోవడంతో తలంబ్రాలు, పట్టువస్త్రాల సమర్పణలో ప్రోటోకాల్ లేదని ఆలయ వర్గాలు తెలపడంతో ఎమ్మెల్యే వేదికపై కాకుండా వీవీఐపీ గ్యాలరీలో కూర్చుని కల్యాణం తిలకించారు. అనంతరం కొమురవెల్లిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

కల్యాణ మహోత్సవానికి గతంలో వేలాదిగా భక్తులు తరలివచ్చేవారని, ఈసారి సంఖ్య తగ్గిందన్నారు. రాజకీయాలకు తావులేకుండా పట్టువస్త్రాలు, తలంబ్రాలు మంత్రులు, ఎమ్మెల్యేలు సమర్పించాల్సి ఉన్నప్పటికీ ప్రోటోకాల్ లేకుండా తాము మాత్రమే తీసుకువెళ్తామనడం సబబు కాదన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మల్లారెడ్డి

కష్టపడ్డ.. పాలమ్మిన..: మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

కొమురవెల్లి మల్లన్న తమ ఇలవేల్పు దైవమని, యేటా మల్లన్నను దర్శించుకుంటున్న క్రమంలో మల్లన్న కల్యాణానికి వచ్చినట్లు మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు.

కల్యాణానంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తాను చిన్ననాటి నుంచి ఎంతో కష్టపడ్డానని, పాలు, పూలు అమ్మి ప్రయోజకుడినయ్యానని, మల్లన్న దయతో మరింత ఎదిగానన్నారు.

దేవుడి దగ్గర కూడా రాజకీయమేనా పల్లా : జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి

చేర్యాల (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రోటోకాల్ పేరిట మొసలికన్నీరు కార్చుతూ దేవుడి దగ్గర కూడా రాజకీయం చేయడం తగదని జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే పల్లా విషయమై ఆదివారం కొమురవెల్లిలో విలేకరులతో మాట్లాడారు. దేశఆర్థికగతిని మార్చిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతిచెందడంపై దిగ్భ్రాంతి వ్యక్తమవుతుందని, ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కనీసం సంతాపం వ్యక్తం చేయలేదన్నారు. సంతాపదినాల కారణంగా మంత్రులు హాజరు కాలేదని, తద్వారా అధికారికంగా ఆలయవర్గాలే తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించారే తప్ప అందులో ప్రోటోకాల్ ఉల్లంఘన ఏదీ జరగలేదన్నారు.

హక్కుల కోసం ముస్లింలు ఉద్యమించాలి

ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షుడు అబ్బాస్

గోవిందరావుపేట, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ముస్లింలు తమ హక్కుల కోసం ఉద్యమించాలని ఆవాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్డీ.అబ్బాస్ అన్నారు. మండలంలోని పస్రాలోఎమ్డీ.గఫార్ అధ్యక్షతన ఆదివారం జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. దేశంలో ముస్లింలపై రోజురోజుకూ దాడులు పెరిగి పోతున్నాయని అన్నారు. మసీదుల్లో శివలింగాలు ఉన్నాయనడం హాస్యాస్పదమని అన్నారు. మత విశ్వాసాలను పరిగణనలోకి తీసుకుని 1991 చట్టం ప్రకారం పురాతన కట్టడాలను ముట్టుకోవడానికి వీలులేదని చెబుతున్నా మతోన్మాదశక్తులు దానిని బేఖాతర్ చేస్తూ చట్టాన్ని ధిక్కరిస్తున్నాయని అన్నారు. ముస్లింల అభివృద్ధికి సచార్ కమిటీ చేసిన సిఫారసులను అమలు చేయాలని, మైనారిటీల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించి కార్పొరేషన్ ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. ముస్లిం మైనారిటీలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. ఈసదస్సులో ఆవాజ్ సంఘం జిల్లా నాయకులు యాసీన్ షౌరీ, గఫార్‌ఖాన్, సిరాజొద్దీన్, జానీ, అఫ్రోజ్, అబ్దుల్ రహీం, గఫూర్, దావూద్, హాజీ, అక్బర్‌పాషా, సాజిద్‌ఖాన్, నసీం, సద్దాం హుస్సేన్, ఇబ్రహీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు అబ్బాస్

అతి విశిష్ట రైల్వే పురస్కారానికి కుమారస్వామి ఎంపిక



స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన రైల్వే ఉద్యోగి గట్టు కుమారస్వామి గౌడ్ రైల్వే అత్యున్నత పురస్కారమైన అతివిశిష్ట రైల్వే సేవా పురస్కారం024 ఎంపికయ్యారు. రైల్వే ఆలేరు సెక్షన్ పరిధిలో సీనియర్ సెక్షన్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. 33ఏళ్లుగా రైల్వేలో విశిష్ట సేవలు అందించినందుకు సౌత్ సెంట్రల్ రైల్వే అవార్డుకు ఎంపిక చేశారు. ఖాజీపేట-సికింద్రాబాద్ పరిధిలో అవార్డుకు ఎంపికైన ఒకే ఒక ఉద్యోగి కుమారస్వామి కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ 33ఏళ్ల తన సర్వీసులో ఈ అవార్డుకు తనను ఎంపిక చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. అధికారులు ఎంపిక చేయడం జీవితంలో మరిచిపోలేని విషయమన్నారు. కరోనా తరువాత అవార్డులను రైల్వే ఈ ఏడాదే ప్రకటించిందని అందులో తనను ఎంపిక చేయడం గర్వంగా ఉందన్నారు. జనవరి 3న సికింద్రాబాద్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ చేతులమీదుగా అందుకోనున్నట్లు తెలిపారు.

చేనేత ఐక్యవేదిక అధ్యక్షుడిగా సుదర్శన్



పాలకుర్తి, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర చేనేత ఐక్య వేదిక జనగామ జిల్లా అధ్యక్షుడుగా పాలకుర్తికి చెందిన కూర పాటి సుదర్శన్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ ఆదివారం హైదరాబాద్‌లో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ చేనేత కార్మికులు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి పోతున్నారన్నారు. కార్మికుల హక్కుల కోసం అందరిని కలుపుకుపోతానని అన్నారు. చేనేత కార్మికులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

జనగామ కల్చరల్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ వృత్తి విద్య కోర్సులు అభ్యసించిన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జనగామ డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. 2022, 2023, 2024 విద్యాసంవత్సరాలలో ఎంఎల్‌టీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ కోర్సులలో ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులన్నారు. అర్హులైన వారు ఈనెల 30 నుంచి జనవరి 9 సాయంత్రం 5 గంటల వరకు జనగామ కలెక్టరేట్ సెకండ్ ఫ్లోర్ ఎస్-20లోని డీఐఈవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వీరికి చంపక్‌హిల్స్‌లోని ప్రసూతి ఆస్పత్రిలో శిక్షణ అందిస్తారన్నారు. వివరాలకు 97016 62213 నంబరులో సంప్రదించాలన్నారు.

కొమురం ప్రభాకర్‌కు డాక్టరేట్


డాక్టరేట్ ఇచ్చిన ప్రతినిధులతో కొమురం ప్రభాకర్

కేయూ క్యాంపస్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీల హక్కుల కోసం చేసిన సామాజిక సేవలకు గుర్తింపుగా కొమురం ప్రభాకర్‌కు డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ఆదివారం ఏషియా వేదిక కల్చరల్, రీసెర్చ్ యూనిర్సిటీ, స్ఫూర్తి అకాడమీ వారు సంయుక్తంగా ప్రభాకర్‌కు డాక్టరేట్‌కు ఎంపిక చేసి ప్రకటించారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డులో గల కళాభారతి భవనలో కొమురం ప్రభాకర్‌ను సత్కరించి గౌరవ డాక్టరేట్ పట్టాను అందచేశారు. మంగపేట మండలం తిమ్మాపురంలో కొమురం సమ్మక్క- భద్రయ్యల కుమారుడైన ప్రభాకర్. కాకతీయ యూనివర్సిటీ మ్యాథ్స్ విభాగంలో పీజీ పూర్తి చేశారు. చదువుతోపాటు ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ, ఆదివాసీ విద్యార్థి సంఘాల్లో పనిచేస్తున్నారు. ఉమ్మడి ఏపీలో 9 ఐటీడీఏ ప్రాంతాల్లో విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేశారు. తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడిగా ఆదివాసీలను రాజ్యాంగ హక్కులు- చట్టాలపై చైతన్య పరుస్తున్నారు. పీసా చట్టం జిల్లా కోఆర్డినేటర్‌గా ఐటీడీఏలో ఉద్యోగం చేస్తున్నారు. గిరిజన ప్రాంతాలలో గ్రామ సభల్లో ఖనిజ సంపదపై హక్కులు భూములపై అవగాహన కల్పిస్తున్నారు. గిరిజన సంస్కృతి- సంప్రదాయాల పరిరక్షణ కోసం పాటుపడుతున్నారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చే పథకాలను అందరూ సద్వినియోగం చేసుకునేలా చైతన్య పరుస్తున్నారు. గతంలో కొమురం ప్రభాకర్‌కు కొమురం భీమ్ జాతీయ అవార్డు-2023, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు దక్కింది. కాగా గౌరవ డాక్టరేట్ పొందిన కొమురం ప్రభాకర్‌ను పలువురు అభినందించారు.

రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలంతా ఏకం కావాలి

బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

కేయూ క్యాంపస్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : 2028 ఎన్నికల్లో రాజ్యాధికార మే లక్ష్యంగా బీసీలంతా ఏకం కావాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం కేయూ గెస్ట్‌హౌస్ వద్ద బీసీ విద్యార్థి సంఘం కేయూ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కేయూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కేయూ ఇన్‌చార్జ్ ఆరెగంటి నాగరాజుగౌడ్ అధ్యక్షత సమావేశం జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన వేణుగోపాల్ మాట్లాడుతూ.. జనాభాలో సగ భాగమైన బీసీలపై రాజకీయ పార్టీలన్నీ వివక్ష చూపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ కులాల లెక్కలు తీయాలని డిమాండ్ చేశారు. బీసీలకు జనాభా దామాషా మేరకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తగిన విధంగా రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 22 శాతమే రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని అన్నారు. కుల గణన చేపట్టిన 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలంతా సంఘటితమై న్యాయమైన డిమాండ్లను సాధించుకోవాలని అన్నారు. రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రిని చేయాలని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో గ్రామ స్థాయినుంచి బీసీలంతా ఏకమై బీసీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం గౌరవ అధ్యక్షుడు, కేయూపాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్రా రాజుగౌడ్, హనుమకొండ బీసీ సంఘం అధ్యక్షుడు మాడిశెట్టి నాగరాజు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల్లో యథేచ్ఛగా రియల్ ఎస్టేట్

ప్లాట్లుగా వ్యవసాయ భూములు ● గ్రీన్ ల్యాండ్ కోల్పోతున్న జీపీలు

తొర్రూరు రూరల్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : పట్టణాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం కొంతమేర తగ్గడంతో వ్యాపారులు గ్రామాలు ఎంచుకున్నారు. దీంతో తొర్రూరు డివిజన్ కేంద్రానికి సమీపంలో ఉన్న గ్రామాల్లో యథేచ్ఛగా వ్యవసాయ భూములు ప్లాట్లుగా మార్చుతున్నారు. వరంగల్-తొర్రూరు హైవే వెంట 5కిలో మీటర్ల మేర ఎకరం భూమి సుమారు రూ.3 కోట్లకు పైగా పలుకుతుంటే తొర్రూరు-ఖమ్మం వెంట రూ.2 కోట్లకు పైగా ధర ఉంది. వరంగల్ హైవే వెంట గజం భూమి రూ.20వేల నుంచి రూ.25వేల వరకు ఉంటే, ఖమ్మం రహదారి వెంట రూ.8 వేలకు పైగా, మహబూబాబాద్ రోడ్డుకు రూ.6వేలకు పైగానే ఉంది. వ్యవసాయ భూములను ఎంచుకొని వ్యాపారం కొనసాగిస్తుండడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలు కొనలేని స్థితిలో ఉన్నాయి.

ధరణిలో 1 గుంట వ్యవసాయ భూమిని సైతం రిజిస్ట్రేషన్ చేసుకునే సదుపాయం ఉంది. దీన్ని ఆసరాగా తీసుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎకరాల్లో కొనుగోళ్లు చేసి గుంటల్లో విక్రయిస్తున్నారు. కొనుగోలు దారులు తహసీల్దార్ కార్యాలయం నుంచి నాలా పొంది నిర్మాణాలు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు.

అయితే భూమి తనపేరు మీదకు మారిందని చేస్తున్నారే తప్పా, భవిష్యత్‌లో జరగబోయే నష్టాలను గ్రహించలేక పోతున్నారని అధికారులు వెల్లడిస్తున్నారు. మండలంలోని నాంచారిమడూరు, వెల్లికట్టె, పత్తేపురం, మాటేడు, గుర్తూరు, మడిపల్లి గ్రామాల్లో విచ్చలవిడిగా ప్లాట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అయితే వెంచర్‌గా ఏర్పాటు పూర్తిస్థాయిలో లేకపోవడంతో గ్రామ పంచాయతీలకు రావాల్సిన 10శాతం గ్రీన్‌ల్యాండ్‌ను, ప్రభుత్వ ఆదాయన్ని కోల్పోతున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు.


నాంచారిమడూరు గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన ప్లాట్లు

లే అవుట్ నిబంధనలు

నాలా అనుమతి, ఆ భూమి పత్రాలతో పాటు పహాణి, వన్‌బీ, ఈసీ తదితర పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి. లేఅవుట్ చేయాలంటే జీపీలో దరఖాస్తు చేసుకొని బీపాస్‌లో అప్‌లోడ్ చేస్తారు. కలెక్టర్ ఛైర్మన్‌గా ఆర్‌డబ్ల్యూఎస్, పీఆర్, డీపీవో జిల్లాస్థాయి అధికారులతో ఉన్న టాస్క్‌ఫోర్స్ కమిటీ ఆదేశాల మేరకు అధికారులు ఆ స్థలాన్ని పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిస్తారు. ఉన్న భూమిలో 10శాతం జీపీకి గ్రీన్‌ల్యాండ్, 30 నుంచి 40 ఫీట్ల మధ్య రోడ్లు, డ్రైనేజీ, పైపులైన్లు, వీధిలైట్లు తదితర సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలి. అయితే రియల్ ఎస్టేట్ వ్యాపారులు వారి ఇష్టానుసారంగా దారి తీసి, గ్రీన్‌ల్యాండ్ లేకుండానే విక్రయిస్తున్నారు. పూర్తిస్థాయిలో హద్దు రాళ్ల ఏర్పాటు చేయకపోవడంతో వెంచర్లు, లేఅవుట్‌ను పంచాయతీ అధికారులు గుర్తించలేకపోతున్నామని వెల్లడిస్తున్నారు. నాలా అనుమతి పొందాలంటే ధరణిలో దరఖాస్తు చేసుకొని ఆన్‌లైన్ ద్వారా పొందాలి. ఆన్‌లైన్‌లో నాలాకు చలాన చెల్లిస్తే పట్టాదారు పాసుపుస్తకంలో భూమి తొలగించబడుతుంది. ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. వచ్చిన నాలాతో పంచాయతీరాజ్ అధికారులు తాత్కాలిక నెంబరుతో నిర్మాణానికి అనుమతి ఇస్తున్నారు తప్పా ఎలాంటి అనుమతులు, రుణాలు పొందడానికి వీలుండదని పంచాయతీ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

13,900 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు

మండలంలోని వివిధ ప్రాంతాల్లో భూములు కొనుగోలు చేసుకొని ఎల్ఆర్ఎస్ కోసం మునిసిపల్ పరిధిలో 10,300, గ్రామాల్లో 3,600 మంది వెరసి 13,900 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నట్లు రెవెన్యూ అధికారులు వెల్లడిస్తున్నారు. గతంలో గుంటల్లో భూమి కొనుగోలు చేసిన వారికి ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు అవకాశం కల్పించింది. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు 120గజాలలోపు ఉంటే ఉచితంగా రెగ్యూలర్ అయ్యే అవకాశం ఉందని, పైగా ఉంటే భూమి విలువను బట్టి రిజిస్ట్రేషన్ చలాన చెల్లించాల్సి ఉంటుందంటున్నారు.

5 గుంటలకు పైగా ఉంటేనే పాసు పుస్తకం



జి.శ్రీనివాస్, తహసీల్దార్, తొర్రూరు

వ్యవసాయ భూముల్లో ప్లాట్లు కొనుగోలు చేసుకుంటే ఐదు గుంటలకు పైగా ఉంటేనే పాసు పుస్తకాలు జారీ చేస్తాం. ఐదు గుంటలకు తక్కువగా ఉంటే కచ్చితంగా నాలా తీసుకుంటేనే రిజిస్ట్రేషన్ అవుతుంది. ప్రస్తుతానికి చాలా వరకు సాగులో ఉండని వ్యవసాయ భూముల్లో నిర్మాణాల కోసం నాలా అనుమతులు తీసుకుంటున్నారు. ఇటీవల సర్వే చేశాం. ప్రభుత్వ నిబంధనలు ఉన్న ప్లాట్లను మాత్రమే ప్రజలు కొనుగోలు చేయాలి.

అనుమతులున్న ప్లాట్లనే కొనుగోలు చేయాలి



నర్సింగరావు, ఎంపీడీవో, తొర్రూరు

ధరణిలో గుంటల్లో రిజిస్ట్రేషన్ చేసే అవకాశం ఉండడంతో జీపీలకు రావాల్సిన గ్రీన్ ల్యాండ్, ఆదాయం కోల్పోతున్నాం. కొంతమంది నాలా చేసుకొని రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే భవిష్యత్‌లో కొనుగోలుదారులు నిర్మాణాలు చేసుకునే సమయంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికే జీపీ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ప్లాట్ల నిర్వాహకులకు నోటీసులు ఇవ్వడంతో పాటు, ప్లాట్లలోని హద్దురాళ్లను తొలగిస్తున్నాం. ప్రభుత్వ అప్రూవల్ ఉన్న డీటీసీపీ అనుమతులు ఉన్న వెంచర్లలోనే ప్లాట్లు కొనుగోలు చేయాలి.

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

రైతులకు ఈ ఏడాదీ సాగు కష్టాలు తప్పలేదు. ప్రకృతి వైపరీత్యాల ప్రభావం పంటలపై పడి.. ఆశించిన స్థాయిలో దిగుబడి లేకపోవడంతో పాటు మద్దతు ధర లభించక పత్తి, మిర్చి రైతులు తీవ్రంగా నష్టాలను ఎదుర్కొంటున్నారు. అయితే సన్న రకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ ఇవ్వటం అన్నదాతలకు కొంత ఊరటనిచ్చిన అంశం. అయితే ఈ ఏడాది రెండు పంటలకు ప్రభుత్వం పెట్టుబడి సాయం రైతు భరోసా ఇవ్వకపోవటం, రూ.2 లక్షలకు పైగా రుణం ఉన్న రైతులకు కూడా మాఫీ చేస్తామని చెప్పి అమలు చేయకపోవటం పట్ల అన్నదాతలు అసంతృప్తితో ఉన్నారు. ఇక వరంగల్ మిర్చికి జియో గ్రాఫికల్ ఇండికేషన్ (జీఐ) ట్యాగ్ లభించటంతో పాటు అఖిల భారత పత్తి పరిశోధన పథకం (ఏఐసీఆర్) కింద పత్తి పరిశోధన కేంద్రం మంజూరు కావటంతో ఊరట నిచ్చాయి. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పనుల్లో కదలిక రావడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



- రైతన్నలకు ఈ ఏడాదంతా అవరోధాలే..
- ఆశించిన స్థాయిలో పత్తి, మిర్చి పంటలకు దక్కని మద్దతు ధర
- రుణమాఫీతో అన్నదాతలకు కాస్త ఉపశమనం
- సాయం అందక అన్నదాతకు పెట్టుబడి కష్టాలు

మద్దతు ధర ఢమాల్.. అన్నదాతలు డీలా

పత్తికి ఆశించిన స్థాయిలో ధరలు లేక రైతులు డీలా పడుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా సుమారు 6.30లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయగా.. పత్తి విక్రయాలకు పెద్ద మార్కెట్టుగా ఉన్న వరంగల్ వ్యవసాయ మార్కెట్లో క్వింటా పత్తికి రూ.5,300 నుంచి రూ.7,100 వరకు ధర పలుకుతోంది. కేంద్ర ప్రభుత్వం క్వింటాలు పత్తికి మద్దతు ధరను రూ.7,521ను ప్రకటించింది. సీసీఐ తేమ నిబంధనలతో రైతులు ప్రైవేటులోనే అమ్ముకుంటూ తీవ్రంగా నష్టాలను ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పత్తిపై క్వింటాలుకు రూ.475 బోనస్ ఇస్తామని ఇచ్చిన హామీని కూడా ఈ ఏడాది నెరవేర్చలేదు. అలాగే మిర్చి రైతులకు కూడా ఆశించిన స్థాయిలో ధరలు లేక డీలా పడుతున్నారు. రైతులు ఎక్కువ సాగు చేసే తేజ రకం మిర్చికి తాలుత రూ. 9వేల నుంచి రూ.16వేల మధ్య ధరలు కొనసాగుతున్నాయి. వండర్ హాట్ మిర్చి రూ.11వేల నుంచి రూ.14 వేల మధ్య ధరలున్నాయి. గతేడాది డిసెంబరులో తేజ రకం మిర్చికి గరిష్ఠంగా రూ.23,200 ధర వచ్చింది. వండర్ హాట్‌కు గరిష్ఠంగా రూ.28,503 ధర వచ్చింది. గతేడాది ధరలతో పోల్చితే ఈసారి భారీగా మిర్చి ధరలు పతనమవుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. తేజ రకం మిర్చికి క్వింటాలుకు రూ.7వేల వరకు, వండర్‌హాట్‌కు సగానికి సగంగా రూ.14వేల వరకు ధరలు తగ్గినట్లుగా మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. వీటితో పాటు గతేడాది డిసెంబరులో తేజ రకం ఏసీ మిర్చికి గరిష్ఠంగా రూ. 24,250 ధర ఉండగా, వండర్‌హాట్ రకం ఏసీ మిర్చి గరిష్ఠంగా రూ.27,300 వరకు ధరలు పలికాయి.

అయితే ప్రస్తుతం తేజ రకం ఏసీ మిర్చికి గరిష్ఠంగా రూ.15,500 వరకు, వండర్ హాట్ రూ.13వేల వరకే ధరలున్నాయి. దీంతో గతేడాదితో పోల్చితే సగం ధరలు దక్కడంతో కోల్‌స్టోరేజీల్లో నిల్వ చేసుకున్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని ఆందోళన చెందుతున్నారు. అయితే ప్రభుత్వం ప్రకటించినట్టుగా సన్నధాన్యం పండించిన రైతులకు రూ.500బోనస్ ఇవ్వడం ఒక్కటే రైతులకు ఊరట.

భరోసా లేక దిగాలు

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా అందక అన్నదాతలు పెట్టుబడికి ఇబ్బందులు పడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకం కింద ఎకరాకు యాసంగి, వానకాలం పంటలకు రెండు విడతల్లో రూ. 10వేల ఆర్థిక సాయాన్ని రైతులకు అందించింది.

అయితే తాము అధికారంలోకి వస్తే రైతుబంధు పథకం స్థానంలో రైతు భరోసా పథకం ద్వారా రైతులకు ఎకరాకు రెండు విడతల్లో రూ.15వేల పెట్టుబడి సాయం అందిస్తామని హామీ ఇచ్చింది. గతేడాది డిసెంబరులో యాసంగి పంటలకు పాత పద్ధతిలోనే రూ.5వేల చొప్పున ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 8,89,787మంది రైతులకు రూ. 903.93కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించింది. ఈ ఏడాది ఖరీఫ్, యాసంగి పంటలకు ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వకపోవటంతో రైతులు పెట్టుబడికి ప్రైవేటు అప్పులు చేయాల్సి వస్తుంది.

మన చపాటకు జీఐ ట్యాగ్





వరంగల్ ప్రాంతంలోనే ప్రత్యేకంగా సాగు చేసే చపాట మిర్చికి జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జీఐ) ట్యాగ్ లభించింది. ఇందుకోసం 2021 నుంచి చేస్తున్న ప్రయత్నాలు ఫలించాయి. జీఐ కోసం తిమ్మంపేట మిర్చి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ 2022లో దాఖలు చేసిన అప్లికేషన్ ఇటీవలే ఇండియన్ పేటెంట్ ఆఫీస్ (ఐపీవో) ఆమోదం పొందింది. 1972లోనే ఉమ్మడి వరంగల్ జిల్లాలో నగర మిర్చిగా పిలిచినా.. వరంగల్ మిర్చిగానే మార్కెట్‌లోకి వచ్చింది. ఎక్కువగా పచ్చళ్లలో ఈ మిరప పొడిని, ఎండు మిర్చిలను వినియోగిస్తూ వస్తున్నారు. కారంతో పాటు తీపి కలిసి ఉండటం, ఎరుపు రంగు ఎక్కువగా ఉండటంతో పచ్చళ్లు కూడా చాలా రోజులు పాడవ్వకుండా ఉండటంతో ఈ మిర్చి సాగు క్రమంగా ఇతర ప్రాంతాలకు పాకింది. మెక్సికన్ క్యాప్సికమ్‌ను పోలి ఉండే ఈ మిరప ఎక్కువ కారం లేకుండా కొంచెం తీపిగా ఉండటం దీని ప్రత్యేకత. వరంగల్ మిర్చిగా మొదట పిలిచేవారు. ఆ తరువాత లంబుకాయ, సింగిల్ పట్టి, డబుల్ పట్టి, టమాట మిర్చి అని పిలుస్తున్నారు. జీఐ ట్యాగ్ లభించటంతో అంతర్జాతీయ మార్కెట్‌లో చపాట మిర్చికి డిమాండ్ పెరగనుంది.

రుణమాఫీ.. రైతు హ్యాపీ

ప్రభుత్వం మూడు విడతల్లో రైతలకు రుణమాఫీ చేయగా.. మొదటి రెండు విడతల్లో ఉమ్మడి జిల్లాలో 2,08,077మంది రైతులకు రూ.1,506.50కోట్ల రుణం మాఫీ అయ్యింది. మూడో విడతగా ఆగస్టు 15వ తేదీన 56,704మంది రైతులకు రూ.735.29కోట్లు కాగా.. మొత్తం మూడు విడతల్లో 2,64,781మంది రైతులకు రూ.2,241.79కోట్ల రుణమాఫీ చేసింది. ఏకకాలంలో ఇంత పెద్దమొత్తంలో రుణమాఫీ కావటంతో రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. అయితే నాలుగో విడతలో రూ.2లక్షలకు పైన రుణం ఉన్న రైతులకు కూడా డిసెంబరు ఆఖరుకల్లా రెండు లక్షల వరకు మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా, అమలు కాకపోవటంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. రూ.2లక్షలకుపైగా రుణం ఉన్న రైతులు సుమారు 10వేల మందికి పైగా ఉండే అవకాశం ఉంది. వీరికి కూడా రుణమాఫీ చేస్తారనే ఆశతో ఈ ఏడాదంతా ఎదురుచూస్తూనే ఉన్నారు.

ప్రాజెక్టుల్లో కదలిక

పాతికేళ్ల క్రితం మొదలైన దేవాదుల ప్రాజెక్టు పనులు ఇంకా పూర్తి కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత దేవాదుల ప్రాజెక్టుపై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. ఆగస్టు 30న భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ములుగు జిల్లాలోని దేవాదుల ప్రాజెక్టును పరిశీలించారు.

2026 మార్చినాటికి దేవాదుల పనులు పూర్తి చేస్తామని, ఇందుకు కావాల్సిన రూ. 680కోట్ల నిధులను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే భూపాలపల్లి జిల్లాలో రూ.286కోట్లతో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు.

ఓరుగల్లుకు పత్తి పరిశోధన కేంద్రం

అఖిల భారత పత్తి పరిశోధన పథకం(ఏఐసీఆర్) కింద డిసెంబరు 4వ తేదీన వరంగల్‌లో పత్తి పరిశోధన కేంద్రాన్ని మంజూరు చేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఈ పరిశోధన కేంద్రం అమల్లోకి రానుంది. దీంతో జాతీయ స్థాయిలో పత్తి సాగుపై వరంగల్ కేంద్రంగా పరిశోధనలు చేయనున్నారు. అధిక దిగుబడులను ఇచ్చే సాగు, సమతుల ఎరువులు, చీడలు, తెగుళ్ల నివారణ చర్యలు, పరిశోధన కేంద్రం నుంచి అభివృద్ధి చేసిన మెరుగైన రకాల పెంపకం, అధిక నాణ్యత, స్థిరమైన ఉత్పత్తి లక్ష్యంగా ఈ కేంద్రంలో పరిశోధనలు జరగనున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 20 నుంచి 30రకాల బీజీ-2 విత్తనాలనే సాగు చేస్తున్నారు. వీటిపై కూడా ఓరుగల్లులో పరిశోధనలు చేసి, ఈ రకం విత్తనాలు ఇక్కడి భూములకు అనుకూలమో.. కాదో వ్యవసాయ శాస్త్రవేత్తలు వివరించనున్నారు. రైతులు వేరు తెగుళ్లతో పాటు గులాబీ పురుగు ఉధృతితో తీవ్రంగా నష్టపోతున్నారు. దీనిపై పరిశోధనలు చేసి, రిపోర్టు వచ్చే సరికే పంటకు జరగాల్సిన నష్టం జరిగి పోతుంది. వరంగల్‌లోనే పరిశోధన కేంద్రం ఉండటంతో స్థానికంగానే టెక్నాలజీతో వరంగల్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై పరిశోధనలు చేసి, నివారణ చర్యలు సూచించే అవకాశం ఏర్పడుతుంది.


కేసముద్రంలో వరద ఉధృతికి వేలాడుతున్న రైల్వే లైన్ (ఫైల్)



భయపెట్టిన విపత్తులు

- ఈ ఏడాది ప్రకృతి వైపరీత్యాలతో జల్లుమన్న ఓరుగల్లు
- కుంభవృష్టి వానలు.. జల ప్రళయాలతో జనం విలవిల
- పచ్చని అడవిలో విధ్వంసం సృష్టించిన పెను గాలులు
- మేడారం కేంద్రంగా భూ ప్రకంపనలతో ప్రజలు గజగజ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

కుంభవృష్టి వానలు.. జలప్రళయాలు.. పచ్చని అడవుల్లో పెనుగాలులు.. భూ ప్రకంపనలు.. ఇవీ ఈఏడాది ఓరుగల్లు వాసులను భయపెట్టిన విపత్తులు. ఈ ఏడాది ప్రకృతి చేసిన కన్నెర్రతో ప్రజలు వణికిపోయారు. ములుగు జిల్లా మేడారం అడవులు కేంద్రంగా టోర్నడోల బీభత్సానికి వేలాది చెట్లు నేలకూలగా, ఇవే అడవుల సాక్షిగా ప్రకృతి సృష్టించిన భూకంపం ప్రపంచాన్ని జల్లుమనిపించింది. అకాశానికి చిల్లు పడినట్లుగా కురిసిన కుంభవృష్టితో జనజీవనం అతలాకుతలమైంది. ఈ ఏడాది వరుసగా తలెత్తుతున్న ప్రకృతి వైపరీత్యాలు ఓరుగల్లువాసులను టెన్షన్ పెట్టాయి.

మేడారం అడవుల్లో టోర్నాడోల బీభత్సం

ఆగస్టు 31వ తేదీన సాయంత్రం 5.30గంటల నుంచి రాత్రి 7గంటల వాతావరణంలో ఏర్పడిన మార్పులతో ములుగు జిల్లా తాడ్వాయి- మేడారం అడవుల్లో ఒక్కసారిగా భారీ అలజడి చెలరేగింది. పెద్దఎత్తున గాలిదుమారం, సుడి గాలులతో మేడారం అడవుల్లో మహావృక్షాలు కూడా చిగురుటాకులా వణికిపోయాయి. ఈ భారీ గాలికి ఒకటి కాదు రెండు వందలు కాదు.. ఏకంగా 500హెక్టార్లలో 1.20 లక్షలకు పైగా చెట్లు ఒకే నమూనాలో కుప్పకూలిపోయాయి.

ఏకకాలంలో కుంభవృష్టి వానతో పాటు పెనుగాలులు సృష్టించిన బీభత్సం పర్యావరణ శాస్త్రవేత్తలను కూడా ఆశ్చర్యపరుస్తున్నాయి. దీనిని గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్‌గా పర్యావరణవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

క్లౌడ్ బరస్ట్ కలకలం

అకాశానికి చిల్లుపడినట్టుగా వర్షం మొత్తం ఒకే చోట కుప్పగా పడటాన్ని క్లౌడ్ బరస్ట్‌గా పేర్కొంటారు. ఈ ఏడాది ఆగస్టు 31 రాత్రి మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేటలో 40.56సె.మీ, జిల్లా కేంద్రంలో అత్యధికంగా 29.67సె.మీ వర్షం పడింది. కేసముద్రంలో 37.72సె.మీ. వర్షపాతం నమోదవగా, దంతాలపల్లి, కురవి మండలంలో 35.42 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది. కుండపోత వానతో ఆకేరు, మున్నేరు వాగుల్లో ప్రవాహం పెరగటంతో పాటు రైల్వేట్రాక్‌లు కూడా ధ్వంసమయ్యాయి.

సైంటిస్ట్ అశ్విని తన తండ్రి మోతీలాల్ సహా వరదలో కొట్టుకుపోయి మృతి చెందారు. ఒక్కసారిగా రాత్రికిరాత్రే క్లౌడ్‌బరస్ట్‌తో వరదను అంచనా వేయలేకపోతున్నారు. 2023 జూలై 27వ తేదీన తెలంగాణ చరిత్రలోనే తొలిసారిగా ములుగు జిల్లా లక్ష్మీదేవిపేటలో రికార్డు స్థాయిలో 64.98సె.మీ వర్షపాతం నమోదైంది. భూపాలపల్లి జిల్లా చిట్యాలలో 61.65సెం.మీలు, గణపురంలో 47.58సెం.మీటర్ల వర్షపాతం నమోదైంది. ఒక ఏడాదంతా పడాల్సిన వాన అకాశానికి చిల్లుపడినట్టుగా ఒకేచోట ఒకేసారి కుమ్మరించినట్టు పడటంతో వాగులు, చెరువులు వాన తాకిడిని తట్టుకోలేకపోయాయి. ఈ ఏడాది మానుకోట జిల్లాను క్లౌడ్‌బరస్ట్ కాకవికలం చేసింది. వరుసగా గతేడాది నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు ఒకే చోట పడుతుండటం వాతావరణ మార్పులే కారణమని చెబుతున్నారు.


ములుగులో టోర్నాడోకు కూలిపోయిన చెట్లు (ఫైల్)

ఓరుగల్లులో భూ ప్రకంపన

మేడారం- ఐలాపూర్ అడవులు కేంద్రంగా ఏర్పడిన భూకంపం తెలుగు రాష్ట్రాలను వణికించింది. డిసెంబరు 4వ తేదీ ఉదయం 7.27గంటలకు ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం-ఐలాపూర్ అడవుల్లో 40కిలో మీటర్ల లోతున రిక్టర్ స్కేల్‌పై 5.3తీవ్రతతో భూమి కంపించింది. ఐదు నుంచి 10 సెకన్ల వ్యవధిలో 225కిలో మీటర్ల మేర ప్రకంపనలు వచ్చాయి. దీంతో ప్రజలు భయంతో ఇళ్లనుంచి బయటకు పరుగులు తీయగా, మరికొందరు ఏం జరుగుతుందో అని తెలుసుకునేలోపే సాధారణ స్థితికి వచ్చింది. అయితే రిక్టర్ స్కేల్‌పై 5.3మాగ్నిట్యూడ్‌తో 40కిలో మీటర్ల లోతులో భూకంపం రావటం వల్ల పెద్దగా నష్టం జరగలేదని, అదే 10కిలో మీటర్ల లోతులోనే వచ్చి ఉంటే భారీ నష్టం జరిగి ఉండేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రకంపనల తీవ్రత తక్కువగా ఉన్నప్పటికి అక్కడక్కడ ఇంటి సీలింగ్‌లు, పిట్ట గోడలు కూలిపోయాయి. అయితే ఎక్కడ పెద్దగా ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు. ఇలా ఈ ఏడాది మొత్తం ప్రకృతి వైపరీత్యాల మధ్య ప్రజలు వణికిపోయారు.

టైగర్.. అలర్ట్!

పెద్దపులి ప్రవేశంతో అటవీ శాఖ అప్రమత్తం

- నల్లబెల్లి, కొత్తగూడ మండలాల్లో ఆనవాళ్లు
- ఎరవేసే పనిలో అధికారులు

గూడూరు అటవీ ప్రాంతంలో అమర్చిన ట్రాప్ సీసీ కెమెరా



గూడూరు, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి వరంగల్ జిల్లాలో పులి సంచారం.. ములుగు, భూపాలపల్లి, వరంగల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అటవీశాఖ యంత్రాన్ని పరుగులు పెట్టిస్తోంది. అక్కడక్కడా కనిపిస్తున్న పులి పాదముద్రలు సమీప ప్రాంతాల ప్రజలను ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెం, మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని కోనాపురం గ్రామాల్లో పులి పాదముద్రలు కనిపించగా, పులి తన ప్రదేశానికి క్షేమానికి తిరిగి వెళ్లేలా అటవీశాఖ యంత్రాంగం చర్యలు చేపట్టింది. పెద్దపులి గమనం తీరుతెన్నులపై అధికారులు దృష్టిపెట్టారు. పులి అడుగుజాడల కోసం ముమ్మర అన్వేషణ కొనసాగిస్తున్నారు. రెండ్రోజుల కిందట కొత్తగూడ మండలం కోనాపురంలో పులి సంచరించిన అనవాళ్లను అటవీ శాఖ అధికారులు పులి పాదముద్రల ద్వారా సేకరించారు. గూడూరు అటవీశాఖ డివిజన్ పరిధిలోని కొత్తగూడలో పులి సంచరించగా, అది గూడూరు రేంజ్ పరిధిలోకి వచ్చే అవకాశం ఉందని అటవీశాఖ అధికారులు భావిస్తున్నారు. ముందస్తుగా పులి కోసం ఎప్పటికప్పుడు గాలిస్తున్నారు. ఎఫ్‌డీవో చంద్రశేఖర్ నేతృత్వంలో గూడూరు, కొత్తగూడ, గంగారం రేంజ్ అధికారులు సురేష్, వజహత్, శ్రీనివాసన్ ఆధ్వర్యంలో బృందాలను ఏర్పాటు చేశారు. నీటి నిల్వల ప్రదేశాలను పరిశీలించారు.

ఉచ్చులు ఉంటే చిక్కులే..

అటవీ సమీప వ్యవసాయ భూముల్లో అడవి పందులు, ఇతర జంతువుల తాకిడి తట్టుకునేందుకు కొందరు రైతులు ఉచ్చులు, కరెంట్ తీగలు ఏర్పాటు చేస్తుంటారు. వీటిని గుర్తించి తొలగించే పనిలో అటవీశాఖ అధికారులు ఉన్నారు. ఉచ్చులను గుర్తించి తొలగిస్తున్నారు. ఒకవేళ వాటిని అలాగే వదిలేస్తే పులి చిక్కుకునే ప్రమాదం ఉంది. జిల్లా అధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చినట్లు సమాచారం. అటవీశాఖ బృందాలు రంగంలోకి దిగారు. వేటగాళ్ల కదలికలపై అనుమానంతో అధికారులు పులి సంచారం, సమాచారంతో గోప్యతను పాటిస్తున్నట్లు తెలుస్తోంది.

పులి ఎదురుపడితే జాగ్రత్త!

ఒకవేళ మనం పులిని చూసినా.. లేదా పులి మనల్ని చూసినా.. ఆత్మరక్షణ చర్యలు చేపట్టక తప్పదు. పులి ఎక్కడైనా తారసపడితే ముందుగా కదలకుండా నిశ్శబ్దంగా నిల్చోవాలి. శ్వాస వేగంగా తీసుకోకూడదు. పులి వెళ్లిన దిశకు వ్యతిరేక దిశలో వెంటనే వెళ్లిపోవాలి. ఇక్కడ తప్పించుకోవడం ఒక్కటే లక్ష్యంగా ఉండాలి. పులులు సాధారణంగా జింకలాంటి వాటిపై వెనుక నుంచి దాడి చేస్తాయి.

ముఖ్యంగా అవి కూర్చొని ఉన్నప్పుడు వేటాడుతాయి. పైగా అవి జంతువులకు, మనుషులకు మధ్య తేడాను గుర్తించలేవు. అందుకే మనిషి నిల్చొని ఉంటే పులి బారి నుంచి తప్పించుకోవచ్చు. ఇది వేటాడే జంతువు కాదని అది వెళ్లిపోతుంది. గతంలో అటవీ ప్రదేశాల్లో కట్టెలు పొగు చేసుకుంటున్న వారు, లేదా వంగి వ్యవసాయ పనులు చేసుకుంటున్న మనుషులపై వెనుక నుంచి పులి దాడులు జరిపిన సంఘటనలున్నాయి. సాధారణంగా పులికి తలపై దాడి చేసే ఉద్దేశం ఉంటే.. అది ఒక్కసారిగా ఉన్నచోటనే ఆగిపోతుంది. పులి వేటాడాలనుకున్న వారిపై దృష్టి పెడుతుంది. కాళ్లను వంచుతుంది.. దాని చెవులు వెనక్కి వెళ్లినట్లుగా అవుతాయి. ఆగ్రహంగా గాండ్రించి ముందుకు దూకుతుంది. పులి కొంచెం దూరంలో ఉంటే చెట్లు ఎక్కవస్తే వెంటనే చెట్లు ఎక్కేయ్యాలి. కనీసం 15 అడుగుల ఎత్తు ఎక్కే దాకా ఆగొద్దు. అవకాశం ఉంటే ఇంకా పైకి ఎక్కాలి.


నల్లబెల్లిలో డ్రోన్ ఎగరవేస్తున్న ఫారెస్ట్ సిబ్బంది

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చంద్రశేఖర్, ఎఫ్‌డీవో, గూడూరు



పెద్దపులి ప్రవేశంతో అప్రమత్తంగా ఉన్నాం. ప్రస్తుతం పెద్దపులి కొత్తగూడ రేంజ్ పరిధిలోని కోనాపురం, నర్సంపేట రేంజ్ పరిధిలోని రుద్రగూడెంలో సంచరించినట్లు అనవాళ్లు గుర్తించాం. దాని గమనం ఎటువైపు ఉంటుందనే దానిపై దృష్టి పెట్టాం. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అటవీశాఖ ఆధ్వర్యంలో బృందాల వారీగా గాలింపు చర్యలు చేపట్టాం. నీటి ప్రదేశాలు, అటవీప్రాంతాల్లో ఉచ్చులు ఉంటే తొలగించే చర్యలు చేపట్టాం.

వేరే ప్రాంతానికి పెద్దపులి

నల్లబెల్లి (ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని రుద్రగూడెం గ్రామంలో మూడు రోజులుగా పెద్దపులి ఉందని భయం భయంగా రైతులు, ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఆదివారం రుద్రగూడెం ఏనే అడవిలో డ్రోన్‌తో గాలింపు చేశారు.

ఈ ఏనేలో పెద్దపులి లేదని తేల్చేశారు. అలాగే పెద్దపులి అడుగులను వివిధ ప్రాంతాల్లో గుర్తించిన ఫారెస్ట్ అధికారులు.. పెద్దపులి వేరే ప్రాంతానికి పోయిందని నల్లబెల్లి ఫారెస్ట్ సెక్షన్ అధికారి సోమ, నర్సంపేట ఎఫ్ఆర్వో రవికిరణ్ తెలిపారు. రైతులు, ప్రజలు యథావిధిగా తమ పనులు తాము చేసుకోవచ్చన్నారు. అయితే ఇక్కడి నుంచే నర్సంపేట, ఖానాపురం మండలాలకు పులి వెళ్లవచ్చనే అనుమానాలు కలుగుతున్నాయి.

నర్సంపేట, ఖానాపురం మండలాల్లో సంచారం

పొలాల్లో పాద ముద్రలు » అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

నర్సంపేట టౌన్ (ఆంధ్రజ్యోతి): మూడు రోజులుగా నల్లబెల్లి మండలంలోని రుద్రగూడెం శివారులో పులి సంచరిస్తోందని ఫారెస్టు అధికారులు ధ్రువీకరించిన క్రమంలో.. ఆదివారం నల్లబెల్లి మండల శివారులోని నర్సంపేట మండలంలోని రాజుపేట గ్రామ పరిధిలోని జంగాలపల్లి తండాలోని పొలాల్లో పులి సంచరించినట్లు ఆనవాళ్లు కనిపించడంతో రైతులు, ప్రజల్లో కలకలం రేకెత్తింది. పులి సంచరించిందని తండావాసులు తెలపడంతో నర్సంపేట టౌన్ సీఐ రమణమూర్తి ఎస్సైలు రవికుమార్, అరుణ్‌లతో పాటు పోలీసు సిబ్బంది తండా శివారులోని పంట పొలాలను పరిశీలించారు. అలాగే ఫారెస్టు అధికారులు సైతం తండాను సందర్శించి పులి సంచరించినట్లు ధ్రువీకరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ప్రజలు, రైతులు, పశువుల కాపరులు సాయంత్రం 4 గంటల లోపే తమ తమ ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. ఇదిలా వుండగా, పులి సంచారంతో ప్రజలు భయం గుప్పిట్లో కాలం వెళ్లదీస్తున్నారు. పులిని పట్టుకుంటే తప్ప ఎవ్వరికీ కంటి మీద కునుకు తీసే పరిస్థితులు కనిపించడం లేదు.

కీర్యాతండాలో పులి తిరిగిన ఆనవాళ్లు

ఖానాపురం: మండలంలోని కీర్యాతండా, ముత్యాలమ్మతండా, దబీర్‌పేట శివారుల్లోని పంటపొలాల్లో పులి సంచరించిన ఆనవాళ్లు స్థానికులు ఆదివారం గుర్తించారు. కొన్నిరోజులుగా నల్లబెల్లి మండల పరిధిలోని మేడపెల్లి, రుద్రగూడెం గ్రామ శివారుల్లో సంచరించిన పెద్దపులి.. ఖానాపురం మండలంలోకి ప్రవేశించడంతో అటవీ సరిహద్దు గ్రామాల్లోని ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఆదివారం అశోక్‌నగర్, దబీర్‌పేట బీట్ పరిధిలోని ముత్యాలమ్మతండా, కీర్యాతండా సమీపంలోని పొలాల్లోకి వెళ్లిన రైతులకు పులి పాదముద్రలు కనిపించడంతో భయాందోళనకు గురయ్యారు. కీర్యాతండా మాజీ సర్పంచ్ హట్యా తన పొలంలో పులి పాదముద్రలు గుర్తించి ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. ఎఫ్ఆర్వో రవికిరణ్, డీఆర్వో రీనా ఆధ్వర్యంలో ఫారెస్ట్ అధికారులు కీర్యాతండాలో పులి పాదముద్రలను గుర్తించి నమూనాలను సేకరించారు.

ఎవరూ అడవుల్లోకి వెళ్లొద్దు

పాఖాల అడవుల్లో పెద్దపులి సంచరిస్తున్న క్రమంలో అడవుల్లోకి ఎవరూ వెళ్లొద్దని నర్సంపేట ఎఫ్ఆర్వో రవికిరణ్, ఎస్సై రఘుపతి తెలిపారు. పశువులను అడవుల్లోకి మేతకు తీసుకెళ్లొద్దన్నారు.

ఎక్కడైనా పులి పాద ముద్రలు కలిపిస్తే అటవీ శాఖకు సమాచారం అందించాలన్నారు. పులికి హాని తలపెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మల్లన్న కల్యాణం కమనీయం

» వెల్లివిరిసిన ఆధ్యాత్మికత » జనసంద్రంగా ఆలయ పరిసరాలు

చేర్యాల, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): వీరశైవపండితుల మంత్రోచ్ఛరణలు, భక్తుల జయజయధ్వానాలు, మేళతాళాల చప్పుళ్ల, మంగళవాయిద్యాల నడుమ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కేతలమ్మ, మేడలా దేవీలను వివాహమాడినాడు. సనాతన వీరశైవాగమశాస్త్రం ప్రకారం మార్గశిర మాసం చివరి ఆదివారం రోజును పురస్కరించుకుని ఆలయప్రాంగణంలోని తోటబావి ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కల్యాణ వేదికపై వీరశైవ కాశీపీఠాధిపతి మల్లికార్జున విశ్వారాధ్య శివాచార్య వేద పర్యవేక్షణతో పాటు దేవాదాయశాఖ ఆర్‌జేసీ రామకృష్ణారావు పర్యవేక్షణ, ఈవో బాలాజీశర్మ, కల్యాణ ఉత్సవ అధికారి సురేం దర్‌రెడ్డి ఆధ్వర్యంలో నభూతో నభవిష్యత్తు అన్న చందంగా కమనీయంగా, రమణీ యంగా కైంకర్యం నిర్వ హించారు.

కల్యాణ క్రతువు

వీరశైవార్చకులు మల్లికార్జునస్వామి, కేతమ్మ, మేడలాదేవీల ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఊరేగిస్తూ మహిళల కోలాటాల నడుమ భాజాభజంత్రీల మధ్య కల్యాణ మంటపానికి తీసుకువచ్చారు. వరుడు మల్లిఖార్జునస్వామి తరపున కన్యాగ్రహీతలుగా పడిగన్నగారి ఆంజనేయులు దంపతులు, అమ్మవార్లు గొల్ల కేతమ్మ, మేడలాదేవీల తరపున కన్యాదాతలుగా మహదేవుని భాస్కర్ దంపతులు వ్యవహరించారు. వీరశైవ ఆగమపండితులు గణపతిపూజ, స్వస్తివాచనం, మంటప దేవతారాధన ప్రతిష్ఠ, పాదార్చన, భాషింగధారణ, వస్త్రాలంకరణ, మధుసంపర్క స్వీకరణ, గూడజీర శిఖారాధన, కన్యాదానం, మంగ ళసూత్రధారణ జరిపారు. అనంతరం ముత్యాల తలంబ్రాలు, ఓడుబియ్యం పోశారు. ప్రత్యేక పూలఅలంకరణ వేదికపై పట్టు వస్త్రాలతో దేవతామూర్తులు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి కల్యాణ నిర్వహణ తీరు, విశేషాలను డాక్టర్ మహంతయ్య, శశిభూషణ సిద్ధాంతి చేసిన వ్యాఖ్యానం భక్తులను అలరించింది. మల్లన్నకీ జై.. అన్న భక్తులు చేసిన జయజయధ్వానాలతో ఆలయ పరిసరాలు ప్రతిధ్వ నించాయి. దేవదేవుల నామస్మరణలో పులకించిపోయారు.

గర్భాలయంలోనూ..

గర్భాలయంలోనూ మల్లన్నకు శాస్త్రోక్తయుక్తంగా కల్యాణాన్ని నిర్వహించారు. కన్యాదాతలుగా మహదేవుని రవి దంపతులు, కన్యా గ్రహీతలుగా పడిగన్నగారి వంశస్థులైన పడిగన్నగారి మల్లయ్య దంపతులు వ్యవహరించారు. ఏకాదశరుద్రాభిషేకం పూజలు నిర్వహ్యించారు. కాగా, మల్లన్న కల్యాణం ఆద్యంతం ఆలస్యంగా జరిగింది. ఉదయం 10-45గంటలకు జరగాల్సి ఉండగా, మధ్యాహ్నం 12-28గంటలకు మాంగళ్యధారణ చేశారు. కల్యాణ కైంకర్యం నిర్ణీత సమయానికన్నా గంటన్నరపాటు ఆలస్యమడంతో భక్తులు విస్మయం వ్యక్తంచేశారు.

దృష్టి కుంభం-బలిహరణ

తెల్లవారుజామున 4.30గంటలకు గర్భాలయ మండపంలోని వీరభద్రుడికి బలిహరణ చేసి దృష్టికుంభాన్ని ఘనంగా నిర్వహించారు. వీరశైవార్చకులు అన్నంరాశులపై గుమ్మడికాయలు నెలకొల్పి దండకాలతో హోరెత్తించిన అనంతరం గుమ్మడికాయను బలిఇచ్చి స్వామివారి తొలిదర్శనాన్ని ప్రారంభించారు. మల్లన్నకు చత్రకన్ను అమర్చి శతరుద్రాభిషేకం పూజలు నిర్వహించారు.


మంగళసూత్ర ధారణ చేస్తున్న అర్చకులు

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ములుగు
సోమవారం 30 డిసెంబరు 2024

రైతన్న బిజీ బిజీ.. యాసంగికి సిద్ధం

ముమ్మరంగా సాగుతున్న నాట్లు

ఏటూరునాగారం, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీలో యాసంగి పంటకు రైతులు సిద్ధమవుతున్నారు. ఏటూరునాగారం డివిజన్‌లోని ఏజెన్సీ మండలాలలో వారం రోజులుగా వరి నాట్లు ఊపందుకున్నాయి. బోరు బావులు, చెరువులు, కుంటల కింద వేసిన వరి నారు ఏతకు రావడంతో నాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఖరీఫ్ సీజన్ (వర్షాకాలం)లో పండిన పంటల ధాన్యం ఇంకా అక్కడక్కడ కొన్ని గ్రామాల్లో కోతలు అయ్యి ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లోని కల్లాల్లోనే ఉన్నాయి. కాగా గత ఖరీఫ్‌లో వర్షాలు సమృద్ధిగా కురవడంతో చెరువులు, కుంటలల్లో నీరు నిండు కుండల ఉండడంతో రైతులు ముందస్తుగా ఈసారి యాసంగి వరి నాట్లు ప్రారంభించారు. గత ఖరీఫ్‌లో సరైన దిగుబడి రాకపోవడంతో రైతులు నష్టపోయారు. కనీసం ఈసారైనా అనుకున్న దిగుబడి వస్తుదనే కొండంత ఆశతో ముందుగానే యాసంగి పంటలకు రంగం సిద్ధం చేసుకున్నారు. వరి నాట్లకు నార్లు ఎదగడంతో రైతులు వరి నాట్లు వేసే పనుల్లో నిమగ్నమయ్యారు. పొలాలను ట్రాక్టర్ల దమ్ము చక్రాలతో, ఎడ్ల నాగళ్ల ద్వారా దుక్కిదున్నడం, దమ్ముచేయడం లాంటి పనుల్లో రైతులు బిజీ అయ్యారు. ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి, పెద్ద వెంకటాపురం, శివపురం, గోగుపల్లి, రాంనగర్, లంబాడితండా, కొయాగూడ ఎల్లాపురం, షాపల్లి, కొండాయి, కొత్తూరు, దొడ్ల కొత్తూరు, మల్యాలతో పాటు మంగపేట, వాజేడు, కన్నాయిగూడెం తదితర మండలాల్లోని గ్రామాలో ఈ యాసంగి సీజన్‌లో బోరు బావులు, చెరువులు, కుంటల కింద మండలాల వ్యాప్తంగా సుమారు 15 వేల విస్తీర్ణంలో వరి పంటను రైతులు సాగు చేస్తున్నట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. యాసంగిలో అధిక దిగుబడులు వచ్చేందుకు వ్యవసాయ అధికారులు శిక్షణ తరగతుల ద్వారా పలు సూచనలు, సలహాలు ఇవ్వాలని మండల రైతులు కోరుతున్నారు.



శివపురం గ్రామంలో వరి నాట్లు వేస్తున్న కూలీలు

పెరిగిన ఎరువుల ధరలు, కూలీల రేట్లు..

అన్నదాతలకు ఏటా పెట్టుబడి ఖర్చులు పెరిగిపోతున్నాయి. ట్రాక్టర్, నాగళ్లతో దమ్ముచేయడం, దుక్కిదున్నేందుకు ఎకరాకు రూ. 2 వేల నుంచి రూ. 4 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. ఎరువుల ధరలు, కూలీల రేట్లు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు. ఆరుగాలం కష్టపడినా చివరికి పంట చేతికందుతుందన్న నమ్మకం లేదు.

కూలీలతో పంట పొలాల్లో సందడి

యాసంగి సీజన్ వరి పంటల నాట్లు బోరు బావులు, చెరువుల కింద ప్రారంభం కవడడంతో పంట పొలాల్లో ముందస్తు వరి నాట్లు చేయడానికి సిద్ధ మయ్యారు. దీంతో పంట పొలాల్లో కూలీలతో సందడి నెలకొంది.

ఏజెన్సీలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

వెంకటాపురం, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం జరగ్గా ఆయన మాట్లాడారు. మండలంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని, ఆశ్రమ పాఠశాలల్లో కొత్తగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన మెనూ అమలు చేయడంలేదని అన్నారు. ఏజెన్సీ పాఠశాలలపై అధికారుల పర్యవేక్షణ లేక విద్యారంగం కుంటుపడుతుందని అన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించడంలేదని, ఈవిషయంపై ఐటీడీఏ పీవో స్వయంగా పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈసమావేశంలో నాయకులు పూనెం ప్రతాప్, రేగ గణేష్, పాయం కృష్ణ, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా శ్రీకాంత్‌గౌడ్



ములుగు కలెక్టరేట్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): గౌడ సంఘం ములుగు జిల్లా నూతన అధ్యక్షుడిగా తోటకూరి శ్రీకాంత్‌గౌడ్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన గౌడ సంఘం రాష్ట్ర సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌గౌడ్ శ్రీకాంత్‌గౌడ్‌కు నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో జాతి అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పాటుపడతానని అన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఏజెన్సీ కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు మండలంలోని సర్వాపూర్‌లో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. రద్దు చేసిన గీత సొసైటీలను పునరుద్ధరించాలని, ఏజెన్సీ సర్టిఫికెట్లను జారీ చేయాలని, గీతకార్మికులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలని, కాటమయ్య రక్షణ కిట్లను అందించాలని, ప్రమాదం జరిగితే బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా అందించాలని, 50ఏళ్ల దాటినవారికి వృత్తి పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పాదయాత్రలు, ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు

'దళితబంధు' సభను విజయవంతం చేయండి

ములుగు కలెక్టరేట్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లాకేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో జనవరి 6వతేదీన జరిగే దళితబంధు లబ్ధిదారుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర దళితబంధు సాధన ఐక్యపోరాట సమితి అధ్యక్షుడు కోగిల మహేష్, రాష్ట్ర కోఆర్డినేటర్ మడికొండ రమేష్‌లు ఆదివారం ఓ సంయుక్త ప్రకటనలో పిలుపునిచ్చారు. రెండో విడత దళితబంధు నిధుల సాధనే ధ్యేయంగా ఆత్మగౌరవసభ నిర్వహించడం జరుగుతుందని, ఈసభకు జిల్లాలోని లబ్ధిదారులు పెద్దసంఖ్యలో తరలిరావాలని వారు కోరారు.

సీఆర్టీలకు అండగా ఉంటాం : బీఆర్‌ఎస్

ఏటూరునాగారం, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ ఉపాధ్యా యులు (సీఆర్టీలకు) బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు అన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాయలం ఎదుట సీఆర్టీలు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి ఏడో రోజుకు చేరింది. సమ్మె శిబిరాన్ని లక్ష్మీనరసింహారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు రోజులుగా ఉపాధ్యాయులు నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ వారి సమస్యలను పరిష్కరించడంలో ఐటీడీఏ అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ పోరిక గోవిందనాయక్, జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్‌బాబు, ఏటూరునాగారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సనీల్, పీఏసీఎస్ ఛైర్మన్ కూనూరు అశోక్‌గౌడ్, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కూనూరు మహేష్‌గౌడ్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఎమ్డీ. అజ్మత్ ఖాన్, మాజీ శివాలయం ఛైర్మన్ తాడూరి రఘు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లక్ష్మీనర్సింహరావు

విద్యార్థుల సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తాం : ఎస్ఎఫ్ఐ

ఏటూరునాగారం, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల సమస్యలపై పోరాటాలను ఉధృతం చేస్తామని ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు రాకేశ్ అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఎదుట ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎస్ఎఫ్ఐ జెండాను ఎగురవేసి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాకేశ్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ నాటి నుంచి నేటి వరకు విద్యార్థుల సమస్యలపై విద్యార్థుల హక్కులపై పోరాడుతూ వస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ, మండల అధ్యక్ష కార్యదర్శులు ముక్కెర ధనుష్, బట్ట స్వామి, సోడి అశోక్, కుమ్మరి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

మంగపేట, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోమటిపల్లికి చెందిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సర్దన్ నర్సయ్య తండ్రి యాదయ్య మృతి చెందగా ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు ఆదివారం పరామర్శించారు. చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా కార్యదర్శి తూడి భగవాన్‌రెడ్డి, బీసీ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు పెద్ది నర్సింహరావు, మంగపేట మాజీ జడ్పీటీసీ సిద్దంశెట్టి వైకుంఠం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్యగౌడ్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ దామెర సారయ్య, నాయకులు బి. హరికృష్ణ, చింత పున్నారావు, కొప్పాక హన్మంతరావు, చాద మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చివరి దశకు చేరుకున్న ధాన్యం సేకరణ

మల్హర్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలో వరి ధాన్యం సేకరణ చివరి దశకు చేరుకుంది. మరో వారం రోజుల్లో గ్రామాల్లో పూర్తికానున్నట్లు తెలుస్తోంది.. మండలంలో పీఏసీఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 15 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. తాడిచర్ల, పెద్దతూండ్ల, అడ్వాలపల్లి, దుబ్బపేట, కొండంపేట, ఇప్పలపల్లి, ఎడ్లపల్లి, పాత రుద్రారం, చీగురుపల్లి, మల్లంపల్లి, నాచారం, వల్లెంకుంట, కొయ్యూర్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మల్లారం, దుబ్బగట్టు, చిన్నతూండ్ల గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల నుంచి సుమారు 15 వేల క్వింటాల్లు కొనుగోలు చేయగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇప్పటి వరకు 716 మంది రైతుల వద్ద నుంచి 62,899 క్వింటాల్లు కొనుగోలు చేసినట్లు అధికారులు తెలుపుతున్నారు. 615 మంది రైతులకు 54,620s క్వింటాళ్లకు గానూ ఆన్‌లైన్ చెల్లింపులు చేసినట్లు సీఈవో సంతోష్ తెలిపారు. మండల వ్యాప్తంగా మరో 20 వేల క్వింటాళ్ల ధాన్యం ఉంటుందని అధికారులు అంటున్నారు.

చురుగ్గా పీఏసీఎస్ కార్యాలయ పనులు

మల్హర్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన తాడిచర్లలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఇప్పటికే కార్యాలయం చుట్టూ ప్రహరీ నిర్మాణం పూర్తి కాగా ఇనుప గేట్లను బిగించారు. బిల్డింగ్ చుట్టూ పిట్ట గోడ పనులు పూర్త య్యాయి. కార్యాలయంలో స్ట్రాంగ్‌రూం, పీఏసీఎస్ ఛైర్మన్, సీఈవో క్యాబిన్ల పను లు సాగుతున్నాయి. రెండు నెలల క్రితం జరిగిన ఎంసీ మీటింగ్‌లో రూ 20 లక్షలతో అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలు చేయగా సభ్యుల అను మతితో పనులు ప్రారంభించారు. జనవరి 26 లోపు పనులు పూర్తయ్యి అందు బాటులోకి రానున్నట్లు ఛైర్మన్ ఇప్ప మొండయ్య తెలిపారు. డైరెక్టర్లు, రైతుల సహకారంతో కార్యాలయం అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

దూత్‌పల్లిలో చోరీ

చిట్యాల, డిసెంబర్ 29(ఆంధ్రజ్యోతి) : మండలంలోని దూత్‌పల్లి గ్రామానికి చెందిన ముక్కెర యశోద, సారయ్య ఇంట్లో ఆదివారం దొంగతనం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన యశోద కూలి పనికి వెళ్లగా సారయ్య పని నిమిత్తం బయటకు వెళ్లాడు. సాయంత్రం ఇంటికి వచ్చిన సారయ్య తాళం తీసి ఉండటం గమనించి ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లో దాచిన రూ 90 వేల నగదుతో పాటు 20 తులాల వెండి చోరీకి గురైనట్లు తెలిపారు. బాధితుడి సారయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై శ్రావన్‌కుమార్ తెలిపారు.

ఉపాధ్యాయుడికి తెలుగు సేవారత్న పురస్కారం


అవార్డు అందుకుంటున్న

టేకుమట్ల, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాఘవపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆరె రాకేష్‌రెడ్డి తెలుగు సేవారత్న పురస్కారాన్ని ఆదివారం ఖమ్మంలో అందుకున్నారు. పుడమి సాహితీ వేదిక ఆరో వార్షికోత్సవ సందర్భంగా పుడమి జాతీయ వేదిక, మానవ హక్కుల పరిరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఆ అవార్డును ప్రదానం చేశారు. రాకేష్‌రెడ్డి చేస్తున్న సామాజిక సేవను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేశారు.

సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ



చార్మి

కాటారం, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయం విద్యార్థిని బానోత్ చార్మి సీఎం కప్-2024 రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటింది. కిక్ బాక్సింగ్ 50 కిలోల విభాగంలో చార్మి ప్రతిభ కనబర్చి కాంస్య పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, పీడీ గౌతమి ఆదివారం తెలిపారు. గురుకులానికి చెందిన పలువురు విద్యార్థినిలు సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీల్లో భాగంగా జరుగుతున్న వివిధ క్రీడల్లో పాల్గొంటున్నారన్నారు. అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకం సాధించిన చార్మిని ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్స్ సరిత, కల్పన, పీడీ గౌతమి, పీఈటీ శ్రీవిద్య, ఉపాధ్యాయలు అభినందించారు.

పుట్ట మల్లన్న జాతర ప్రారంభం


పుట్ట మల్లన్న వద్ద ఒగ్గు కళాకారులు, భక్తులు

కాటారం, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి):మండలంలోని కాటారం జీపీ పరిధిలోని సబ్‌స్టేషన్‌పల్లిలో రెండు రోజుల పాటు జరిగే పుట్ట మల్లన్న బోనాల జాతర ఆదివారం ప్రారంభమైంది. జాతర కోసం ఆలయాన్ని సర్వాం గసుంద రంగా తీర్చిదిద్దారు. ప్రతీఏటా మార్గశిర మాసంలో పుట్టమల్లన్న బోనాల జాతర జరుగుతుంది. జాతర మొదటి రోజున భక్తులు, ఒగ్గు కళాకారులు ఆలయం వద్ద పచ్చని పందిరి వేసి అనంతరం డోలు వాయిద్యాల మధ్య కాళేశ్వరం గోదావరిలో పుణ్య స్నానాకుఉ వెళ్లారు. కోరిన కోర్కెలు తీర్చె కొంగు బంగారమైన మల్లన్న జాతరలో భాగంగా సోమవారం బోనాలు వండి నైవేద్యం సమర్పించడం, పెద్ద పట్నాలు వేసే కార్యక్రమం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

సమగ్రశిక్షా ఉద్యోగుల వినూత్న నిరసన

ములుగు కలెక్టరేట్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లాకేంద్రంలో సమగ్రశిక్షా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 20వరోజుకు చేరుకుంది. ఈసందర్భంగా ఉద్యోగులు సమ్మెశిబిరం వద్ద పండ్లు అమ్ముతూ వినూత్నంగా నిరసన వ్యక్తంచేశారు. అనంతరం ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ సమగ్రశిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేసి ఉద్యోగభద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసమ్మెలో ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి పాడియా కుమార్, మహిళా అధ్యక్షు రాలు జీవనప్రియ, ఉపాధ్యక్షుడు ఎమ్డీ.ఫిరోజ్, సభ్యులు సుజాత, రాజేశ్వరి, రమేష్, సమన్వయకర్తలు రాజేశ్వరి, ప్రవీణ్, దేవేందర్, సుబ్బారెడ్డి, తిరుమల, చందన, జయ, వసంతలక్ష్మి, భాగ్యలక్ష్మి, పుష్పనీల, అశ్విని, వెంకటలక్ష్మి, లలిత, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.


సమ్మె శిబిరంలో సమగ్రశిక్షా ఉద్యోగులు

'కారు' స్పీడు పెరిగేనా..?

- పార్టీ సంస్థాగత బలోపేతంపై బీఆర్‌ఎస్ ఫోకస్
- ప్రక్షాళన చేసే దిశగా అడుగులు
- త్వరలోనే కొత్త కమిటీల ఏర్పాటు



భూపాలపల్లి కృష్ణకాలనీ, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 'కారు' పార్టీ స్పీడు తగ్గింది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా ఓటమి పాలుకావడంతో బీఆర్‌ఎస్ కేడర్‌లో నిరాసక్తత నెలకొంది. ఈ క్రమంలో చాలా మంది కార్యకర్తల్లో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. మరోవైపు వీరిని ముందుకు నడిపించే వారిలో కూడా చురుకుదనం తగ్గిందని తెలుస్తోంది. భూపాలపల్లి పట్టణంలోని పార్టీ నాయకత్వంలో సమన్వయం లోపించిందనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. గట్టి నేతృత్వం లేకపోవడంతో కేడర్‌లో పార్టీ పట్ల రోజురోజుకూ నిరాసక్తత నెలకొందని తెలుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీని పటిష్ఠ పరిచి కార్యకర్తల్లో నూత నోత్సహాన్ని నింపడంపై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి దృష్టిసారించారని తెలుస్తోంది. ఇందులో భాగంగా త్వరలోనే కొత్త కమిటీల ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. దీనిపై వెంకటరమణారెడ్డి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమై చర్చించినట్లు తెలిసింది. బీఆర్‌ఎస్ పట్టణ కమిటీతో పాటు యూత్, విద్యార్థి, వార్డుల కమిటీల సైతం త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.

మునిసిపల్ ఎన్నికల కోసం..

వచ్చే మునిసిపల్ ఎన్నికల కోసం పార్టీని బలోపేతం చేయడానికి మాజీ ఎమ్మెల్యే దృష్టి సారిస్తున్నట్లు తెలిసింది. దీనికి ప్రత్యేక కార్యాచరణను ఆయన సిద్ధమయ్యారని పార్టీలో చర్చ జరుగుతోంది. పార్టీలో ఉన్న కేడర్‌లోని, అధికార పార్టీకి వ్యతి రేకంగా పోరాటం చేసే నాయకుల్లో ఉత్సాహం నింపే ప్రయత్నం చేస్తున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న పట్టణ కమిటీతో పాటు యూత్, విద్యార్థి కమిటీలను మార్చి కొత్తవారికి అవకాశ మివ్వనున్నట్లు సమాచారం. పార్టీ కోసం ప్రస్తుతం పని చేస్తున్న వారికే సముచిత స్థానం కల్పించే ఆలోచన చేస్తున్నారని తెలు స్తోంది. గత మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ విజయం సాధిం చింది. అనంతరం రాజకీయ సమీకరణాలు మారాయి. బీఆర్‌ఎస్ నుంచి గెలిచిన 11 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. దీంతో ప్రస్తుతం బీఆర్‌ఎస్‌కు 15 మంది కౌన్సిలర్లు ఉన్నారు. కాంగ్రెస్‌కు 13 మంది, బీజేపీ 1, సీపీఐ 1 కౌన్సిలర్లు మొత్తంగా 30 మంది ఉన్నారు. ఇక రాబోయే ఎన్నికల్లో ఎలాగైనా బీఆర్‌ఎస్ మెజారిటీ స్థానాలు సాధించాలంటే ప్రస్తుతం ఉన్న కమిటీల్లో మార్పులు చేర్పులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనే అభిప్రాయాలు బీఆర్‌ఎస్ కేడర్‌లో వ్యక్తమవుతున్నాయి.

రజకుల చేతిలోనే పార్టీల భవిష్యత్తు

ప్రొఫెసర్ కంచె ఐలయ్య

జనగామ రూరల్, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): రజకుల చేతిలోనే రాజకీయ పార్టీల భవిష్యత్తు ఉందని ప్రొఫెసర్ కంచె ఐలయ్య అన్నారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి(టీఆర్‌ఆర్‌ఎస్) రాష్ట్ర 3వ మహాసభను ఆదివారం జిల్లా కేంద్రంలోని నిర్వహించారు. సంఘ జిల్లా అధ్యక్షుడు ఎదునూరి నరేశ్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ గ్రౌండ్ నుంచి ఎన్ఎంఆర్ గార్డెన్ వరకు రజకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎంఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఐలయ్య హాజరై మాట్లాడు తూ రజకులను అంటరానితనంగా చూడడం సరైంది కాదన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ పేరును ఉస్మానియా యూనివర్సి టీకి నామకరణం చేయడం చాలా సంతోషమన్నారు. రజకు ల పిల్లలకు చిన్న వయస్సు పెళ్లిలు చేయకుండా చాకలి ఐలమ్మ యూనివర్సిటీలో చదివేంత వరకు చదివించాలన్నా రు. హైదరాబాదులో రూ.వంద కోట్లతో చాకలి ఐలమ్మ భవ నంను నిర్మించాలని, మామునూరు ఎయిర్‌పోర్టుకు దొడ్డి కొమురయ్య నామకరణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘ జాతీయ అధ్యక్షుడు నడిమిటి శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడు గోపి మాట్లాడుతూ దేశంలో 11 రాష్ట్రాలలో రజ కులు ఓబీసీగా ఉండటంతో ఆర్థిక, రాజకీయ సంక్షేమ పథకాలు అందడంలో వెనుకంజలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పభుత్వం రజకులను బీసీ-ఏ నుంచి ఎస్సీలో కలపాలని, ప్రతీ జిల్లాలో దోబీ గాట్స్ ఏర్పాటు చేయాలని, స్థానిక సంస్థల్లో రజకులకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్‌పర్సన్ పోకల జమున, గ్రంథాలయ సంస్థ జిల్లా ఛైర్మన్ మారుజోడు రాంబాబు, బాలప్పస్వామి పీఠాధిపతి డాక్టర్ శ్రీనివాస్, నాయకులు లక్ష్మణ్, సంబారాజు కుమార్, విఘ్నేశ్, నర్సింగరావు, ఉపేందర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కంచె ఐలయ్య

రోగమొస్తే కష్టమే..

- సింగరేణి ఏరియా ఆస్పత్రిలో డాక్టర్ల కొరత
- పనిచేస్తున్నది ఎనిమిది మంది మాత్రమే..
- ఉన్నవారిపైనే అధిక పని ఒత్తిడి
- కార్మికులకు సరిగా అందని వైద్యం

కాకతీయఖని, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లిలోని సింగరేణి ఏరియా ఆస్పత్రిలో నిర్లక్ష్యం రాజ్యమేలుతోందని కార్మికులు ఆరోపిస్తున్నారు. సరైన సౌకర్యాలు లేక వైద్య సేవలు అంతంత మాత్రమే అందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వైద్యులు కూడా తమ గోడును వెల్లబుచ్చుకుంటున్నారు. సరిపడా సంఖ్యలో నియామకాలు లేకపోవడంతో ఉన్న కొద్ది మంది డాక్టర్లపైనే అధిక పని ఒత్తిడి పెరుగుతోందని అంటున్నారు. నిత్యం వందల సంఖ్యలో ఈ ఆస్పత్రిలో సింగరేణి కార్మికులు, ఉద్యోగులు వైద్య సేవలు పొందుతుండగా ఎనిమిది మంది మాత్రమే ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్నారని తెలుస్తోంది.

నిబంధనలు ఏం చెబుతున్నాయంటే..

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) నిబంధనల ప్రకారం రోజుకు ఒక డాక్టర్ సుమారు 40 మంది రోగులను పరీక్షించాల్సి ఉండగా సింగరేణి ఏరియా ఆస్పత్రిలో ఒక్కో వైద్యుడు సుమారు 200 మందిని చూస్తున్నట్లు తెలుస్తోంది. సింగరేణి ఆస్పత్రిలో వైద్యులు కొరత ఉండటమే కాక ఇక్కడ స్పెషలిస్టుల సంఖ్య తక్కువ ఉంది. దీంతో కార్మికులను అనివార్యంగా కార్పొరేట్ ఆస్పత్రులకు రిఫర్ చేయాల్సి వస్తోంది. ఇలా సింగరేణి సొమ్ము ప్రైవేటు ఆస్పత్రుల పుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

భూపాలపల్లి సింగరేణి ఏరియా ఆస్పత్రిలో క్యాజువాలిటీ, మెటర్నటీ వార్డు, మేల్ ఓపీ, ఫీమేల్ ఓపీలు, పీఎంఈ, స్పెషలిస్ట్ ఓపీ, డిస్పెన్సరీలు, రిలీవర్లు, ఎస్కార్ట్, క్యాంపులు తదితర విభాగాల వద్ద పనిచేసేందుకు 21 మంది వైద్యులు ఉండాల్సిన సింగరేణి ఏరియా ఆస్పత్రిలో కేవలం 8 మంది డాక్టర్లు మాత్రమే పనిచేస్తున్నారు. ఐఈడీ నిబంధనల ప్రకారం 21 మంది మెడికల్ అధికారులు ఉండాల్సి ఉండగా 14మంది మాత్రమే ఉన్నారు. అందులో ఏడుగురు స్టడీ లీవ్ పెట్టారు. ప్రస్తుతం ఏడుగురు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు.. మరొకరిని కాంట్రాక్ట్ పద్ధతిలో తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. అలాగే స్పెషలిస్టులు 17 మంది పనిచేయాల్సి ఉండగా ప్రస్తుతం ఎనిమిది మంది మాత్రమే పనిచేస్తున్నట్లు సింగరేణి అధికారులు తెలిపారు. ఇంకా జనరల్ సర్జన్, ఆప్తమాలజిస్ట్, సైకియాట్రిస్టు, పైథాలజిస్ట్, హెల్త్ అధికారి, పీడియాట్రిస్ట్, స్కిన్ స్పెషలిస్ట్, చెస్ట్ ఫిజీషియన్‌లను నియమించాల్సి ఉందని అంటున్నారు. అలాగే స్టాఫ్ నర్సులు 54 మంది ఉండాల్సి ఉండగా 34 మంది రెగ్యులర్ వాళ్లు ఉన్నారు. 15 మంది కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారని వైద్యులు తెలిపారు. ల్యాబ్ టెక్నిషియన్లు ఐదుగురు అవసరం ఉండగా ఇద్దరు రెగ్యులర్ వారు ఉన్నారని, ముగ్గురిని కాంట్రాక్ట్ పద్ధతిలో తీసుకున్నామని తెలిపారు. ఫార్మసిస్టులు ఏడుగురు ఉండాల్సి ఉండగా ముగ్గురు ఉన్నారు. మరో ముగ్గురిని క్వాలీఫైడ్ బదిలీ వర్కర్స్‌ను తీసుకున్నట్లు సింగరేణి అధికారులు తెలిపారు.

కార్పొరేట్ ఆస్పత్రి వెళ్లాల్సిందే..

యాభై బెడ్లతో ఏర్పాటు చేసిన భూపాలపల్లి ఏరియా సింగరేణి ఆస్పత్రి ప్రస్తుతం వంద పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేందింది. భూపాలపల్లి జిల్లాగా ఏర్పడినప్పటి నుంచి జనాభా పెరిగింది. దీంతో ఏరియాలో ప్రమాదాలతో పాటు రోగాలు కూడా పెరిగాయి. అయితే సింగరేణి కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులకు, ఏరియా చుట్టుపక్క పాంత్రాల ప్రజలకు వైద్యాన్ని అందిస్తోంది. ఈ క్రమంలో రోజుకు 40మంది రోగులు ఏరియా సింగరేణి ఆస్పత్రిలో ఇన్‌పేషెంట్లుగా అడ్మిట్ అవుతున్నారు. వీరిని పరీక్షించేందుకు సరైన స్పెషలిస్ట్ వైద్యులు లేక పోవడంతో హైదరాబాద్ కార్పొరేట్ ఆస్పత్రులకు పంపిస్తున్నారు. సుమారు 600 మంది ఔట్ పేషెంట్లు వచ్చి పరీక్షలు చేయించుకుని వెళ్తారు. ఇన్ పేషెంట్లను వైద్యం కోసం కార్పొరేట్ ఆస్పత్రికి రిఫర్ చేస్తే రోజుల తరబడి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పట్టణాల్లో ఉండాల్సి వస్తోందనే ఆవేదన వ్యక్తమవుతోంది.

డిస్పెన్సరీల్లో నాడీ పట్టేవారే లేరు..

సింగరేణి ఏరియా ఆస్పత్రి కార్మిక కాలనీలకు దూరంగా ఉన్న నేపథ్యంలో వారికి అందుబాటులో డిస్పెన్సరీలను యాజమాన్యం ఏర్పాటు చేసింది. అందులో భాగంగానే భూపాలపల్లి ఏరియాలోని కృష్ణకాలనీ, సుభాష్‌కాలనీలో రెండు డిస్పెన్సరీలను ఏర్పాటు చేసి అక్కడ ఓ డాక్టర్, నర్సు, వార్డు బాయ్, స్కావెంజర్, జనరల్ మజ్దూర్‌ను నియమించేవారు. కార్మికుల కుటుంబ సభ్యులకు గానీ, కార్మికులకు గానీ జబ్బుచేస్తే డిస్పెన్సరీలకు వచ్చి వైద్యులకు చూపించుకుని కావాల్సి మందులు తీసుకుని వెళ్లేవారు. అయితే.. నాలుగు సంవత్సరాలుగా అక్కడ డాక్టర్ అందుబాటులో ఉండటంలేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఏ రోగం వచ్చినా స్టాఫ్‌నర్స్ చూసి మందులు ఇస్తోందని చెబుతున్నారు. ఇంకా ఏమైనా సమస్య ఉంటే ఏరియా సింగరేణి ఆస్పత్రికి వెళ్లాల్సిందిగా సలహా ఇస్తున్నారని అంటున్నారు.


భూపాలపల్లలోని సింగరేణి ఏరియా ఆస్పత్రి